impact
www.impactmeasurement.co.in

Sakshi

Hyderabad - Dec 28, 2018

Page No: 14
Page Name: n.a.
Size: 70 sq. cm
AVE: INR 54,833

Type: Newspaper
Language: Telugu
Circulation: 269,186
Frequency: Daily

News monitored for: Lemon Tree Hotels
Title: Lemon tree hotels Warburg Pincus JV

# లెమన్ ట్రీ హోటల్స్, వార్‌బర్గ్ పింకస్ జేవీ

- రూ.3,000 కోట్ల పెట్టుబడులు
- రెంటల్ హౌసింగ్ ప్రాజెక్టుల అభివృద్ధి




**న్యూఢిల్లీ:** ఆతిథ్య రంగ కంపెనీ లెమన్ ట్రీ హోటల్స్, అంతర్జాతీయ ప్రైవేట్ ఈక్విటీ సంస్థ వార్‌బర్గ్ పింకస్‌లు జాయింట్ వెంచర్ (జేవీ) సంస్థను ఏర్పాటు చేశాయి. రెంటల్ హౌసింగ్ ప్రాజెక్టుల అభివృద్ధి కోసం ఈ జేవీ రూ.3,000 కోట్లు పెట్టుబడులు పెట్టనున్నది. ఈ జేవీలో వార్‌బర్గ్ పింకస్ విభాగానికి 68 శాతం, లెమన్‌ట్రీ హోటల్స్‌కు 30 శాతం చొప్పున వాటాలుంటాయి. మిగిలిన 2 శాతం వాటా లెమన్ ట్రీ వ్యవస్థాపకులు, సీఎమ్‌డీ పతంజలి కేశ్వానీకి ఉంటుంది. విద్యార్థులు, యువ ప్రొఫెషనల్స్ కోసం అందుబాటు ధరల్లో సౌకర్యవంతమైన రెంటల్ హౌసింగ్ ప్రాజెక్టులను ఈ జేవీ చేపడుతుంది. ఏడేళ్లలో లక్ష పడకలను నిర్వహించడం లక్ష్యమని పతంజలి కేశ్వానీ పేర్కొన్నారు.


© Sakshi